క్లుప్తంగా

కొనసాగుతున్న దీక్ష

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామాన్ని మండలం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్ష నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం నూతన మండలం చేయాలని దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సామ రాం రెడ్డి, బోడ లక్ష్మి బాలయ్య, సంతోష్, ఆకుల వెంకన్న, బోడ సుదర్శన్, ఎలగందుల అంజయ్య, రసూల్, శంకరయ్య పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలి

మోత్కూరు : నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలంలో బాలికపై అత్యాచారం చేసి ఆమె మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాలిక కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

20న ఇంటర్వ్యూలు

బొమ్మలరామారం : మైనార్టీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 20వ తేదీన బొమ్మలరామారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్న ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఎంపీడీఓ సరిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 34 గ్రామ పంచాయతీలకు రూ.లక్ష యూనిట్‌ను కేటాయించగా 147 మంది మైనార్టీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు.

నేడు వయోధికుల సమావేశం

బీబీనగర్: మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా వయోధికుల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు నూలి విజయమనోహర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కవులకు ఘన సన్మానం

వలిగొండ : 'దారి దీపాలు' పుస్తకం రచించిన మండల కేంద్రానికి చెందిన కవులు వాకిటి రాం రెడ్డి, రెబ్బ మల్లికార్జున్ లను బుధవారం హైదరాబాద్‌లో తెలంగాణ భాష సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మేడ్చల్ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డి, సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, ఎస్ ఎన్ చారి, ఉప్పలయ్య, హేమలత తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

రాజాపేట : ఈ నెల 24న నిర్వహించనున్న శ్రీ భక్తమార్కండేయ జయంతి ఉత్సవాల వాల్‌పోస్టర్లను మండలంలోని బేగంపేట గ్రామంలో బుధవారం అఖిలభారత పద్మబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు బొమ్మ లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు బోగ హరినాథ్, కృష్ణ, నల్ల విష్ణు, బోగ కమలాకర్, గోపాల్, చెడిదీపు కృష్ణ, రామస్వామి, జనార్దన్ పాల్గొన్నారు.

వార్డు అభివృద్ధికి కృషి



పనులు ప్రారంభిస్తున్న కౌన్సిలర్ వెంకటేశం

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ కౌన్సిలర్ కైరంకొండ వెంకటేశం అన్నారు. వార్డులో చేపట్టిన డ్రెయినేజీ నిర్మాణ పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, వాడిచర్ల కృష్ణ, ప్రదీప్, సింహాయ్య, నాగేందర్ పాల్గొన్నారు.

బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు

గుండాల : బాలలను పనిలో పెట్టుకుంటే యజమానులపై కేసులు నమోదు చేస్తామని సీఆర్పీ దేవనబోయిన లింగయ్య అన్నారు. 6 నుంచి 19 సంవత్సరాల బడి బయటి విద్యార్థుల సర్వేలో భాగంగా బుధవారం గుండాల మండలంలోని గంగాపురంలో ఇటుక బట్టీల వద్ద ఒడిస్సా నుంచి వలస వచ్చిన 15 మంది బాల కార్మికులను గుర్తించినట్లు చెప్పారు. వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. ఆయన వెంట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి ఉన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

రామన్నపేట : వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ ప్రధానకార్యదర్శి రాపోలు జయప్రకాష్ అన్నారు. బుధవారం రామన్నపేటలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాల్వేరు అశోక్, ఎండీ జమీరొద్దిన్, మహ్మద్ ఎజాజ్, గురుకు శివ, మహ్మద్ మహబూబ్‌అలీ, మేడి శంకరయ్య, నోముల లింగస్వామి, మేడి ఎల్లయ్య, ఇంతియాజ్, బాబు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయం పరిశీలన

భువనగిరి : పట్టణంలోని కేంద్రీయ విద్యాలయాన్ని బుధవారం వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అతహార్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకుందన్నారు. భవనాన్ని మార్చాలని కోరారు.

గ్రామీణ అంతర్గత రోడ్లకు మోక్షం

- సీసీ రోడ్ల నిర్మాణానికి ఉపాధిహామీ నిధులు రూ.2.10కోట్లు మంజూరు
- త్వరలో ప్రారంభం కానున్న పనులు

రామన్నపేట : గ్రామీణ ప్రాంతాల్లోని అంతర్గత రోడ్లకు మోక్షం లభించింది. ఇన్నాళ్లూ మట్టిరోడ్లతో పడిన అవస్థలకు తెరపడనుంది. మండలంలోని పలు గ్రామాలకు పాధిహామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ. 2.10కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో ఆయా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలోనే పూర్తి చేయాల్సి ఉంటుంది. గ్రామపంచాయతీల తీర్మాణం ప్రకారం ఫిబ్రవరి నెల చివరి వరకు పనులు పూర్తి చేయాల్సి ఉంది. మరి కొద్ది రోజుల గడువు మాత్రమే ఉండడంతో వేగంగా పనులను పూర్తి చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పనులు పూర్తయిన తర్వాత సంబంధిత బిల్లులు గ్రామపంచాయతీల ద్వారా వీడీసీలకు చెల్లించనున్నారు.

గ్రామాల వారీగా మంజూరైన నిధులు

ఉపాధిహామీ నిధులతో సీసీ రోడ్లు నిర్మించేందుకు ఎంపీ కోమటిరెడ్డి ప్రతిపాదనల మేరకు రూ.35లక్షలు, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రతిపాదనల మేరకు రూ. కోటి 75లక్షలు మంజూరయ్యాయి. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రతిపాదనల ప్రకారం రామన్నపేటకు రూ. 15లక్షలు, ఎన్నారం గ్రామానికి రూ. 10లక్షలు, సిరిపురం, వెల్లంకి గ్రామాలకు రూ. 5లక్షల చొప్పున మంజూరయ్యాయి. ఎమ్మెల్యే ప్రతిపాదనల ప్రకారం దుబ్బాక, లక్ష్మాపురం, నిధానపల్లి, పల్లివాడ, సర్నేనిగూడెం, సిరిపురం, వెల్లంకి, సూరారం గ్రామాలకు రూ. 10లక్షల చొప్పున, బి.తుర్కపల్లి, సిర్నెముల, ఉత్తటూరు గ్రామాలకు రూ. 5లక్షల చొప్పున, బోగారం, ఇస్కిళ్ల, కక్కిరేణి గ్రామాలకు రూ. 15లక్షల చొప్పున, ఎన్నారం గ్రామానికి రూ. 25లక్షల చొప్పున మంజూరయ్యాయి. సీసీ రోడ్లకు మంజూరైన నిధులకు సంబంధించి పనులు చేపట్టేందుకు, గ్రామాల్లో ఎక్కడెక్కడ సీసీ రోడ్డు అవసరమో గుర్తించి.. పరిపాలన పరమైన అనుమతులు తీసుకునే పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. ఇదిలా ఉండగా ఎంతో కాలంగా మట్టి రోడ్లతో పడిన ఇబ్బందులకు మోక్షం లభించనుండడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



లక్ష్మాపురంలో సీసీరోడ్డు వేసేందుకు ప్రతిపాదించిన వీధి

గడువులోగా పనులు పూర్తి చేయిస్తాం



గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉంది. పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయించేందుకు కృషి చేస్తాం. గతంలో ఈజీఎస్ నిధులతో చేసిన పనులకు ఏడాదిన్నర తరువాత బిల్లుల వచ్చాయి. బిల్లుల చెల్లింపు ఆలస్యం కాకుండా చూడాలని కోరుతున్నాం.

– అప్పం లక్ష్మీనర్సు, సర్పంచ్, సిరిపురం

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

యాదగిరిగుట్ట: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో గుండ్లపల్లి దశరథ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గుండ్లపల్లి శ్రీరాంగౌడ్, త్రివిక్రమ్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, కౌన్సిలర్లు గుండ్లపల్లి వాణి భరత్‌గౌడ్, అరుణారాజేష్, ముక్కెర్ల మల్లేష్, భాస్కర్‌గౌడ్, సుడుగు శ్రీనివాస్‌రెడ్డి, బబ్బూరి శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

క్రీడాకారుల ప్రతిభను వెలికితీయాలి

యాదగిరిగుట్ట రూరల్: గ్రామీణ క్రీడాకారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీయాలని డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని వంగపల్లి గ్రామంలో మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి గ్రేస్ బాల్ క్రికెట్ క్రీడా పోటీలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు పట్టుదలతో శ్రమించి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. మ్యాచ్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఆర్పీఎస్ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యుడు మంద శంకర్, జిల్లా నాయకులు బూడిద జానీ, ఆర్గనైజర్స్ కానుగు రాజీవ్ గౌడ్, బొట్టు రాజు గౌడ్, ఎండీ అజ్జు, కానుగు లక్ష్మణ్ గౌడ్, గోపీక్రిష్ణ, కప్పల నరేష్, యడపల్లి మహేష్, భాస్కర్, కృష్ణస్వామి, రాజు పాల్గొన్నారు. మండలంలోని మహబూబ్‌పేట గ్రామంలో దాత పీఏసీఎస్ డైరెక్టర్ ఆరె రమేష్ లావణ్య, కూతురు హరిక జ్ఞాపకార్థం రూ.3 లక్షలతో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ను బుధవారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, సర్పంచ్ ఆరె స్వరూప మల్లేష్, ఎంపీటీసీ కొక్కలకొండ అరుణ, ఉపసర్పంచ్ పల్లెపాటి ప్రభాకర్, మదర్ డెయిరీ డైరెక్టర్ కందాల అలివేలు రంగారెడ్డి, ఆరె మనీష్, ఆరె రమ్య పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : కబడ్డీ ఆడుతున్న డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

క్రీడలతో మానసికోల్లాసం : మాజీ ఎమ్మెల్యే

సంస్థాన్ నారాయణపురం: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని మాజీ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్– 2 క్రికెట్ పోటీల విజేతలకు బుధవారం ఆయన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జక్కలి విక్రమ్, దోనూరి వీరారెడ్డి, నర్సింహ, ధన్‌రాజ్, శ్రీనివాస్, యాదగిరి, పల్లె ఆనంద్, భాస్కర్, రాజు, రామకృష్ణ, నవీన్, శ్రీహరి, మధు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి పరామర్శ

చౌటుప్పల్ : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పర్యటించారు. ఇటీవల మృతి చెందిన కుటుంబాలతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న మండల పరిధిలోని ధర్మోజిగూడెం గ్రామ సర్పంచ్ చిన్నం లావణ్య భర్త చిన్నం మల్లేష్‌ను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, రమనగోని శంకర్, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, సైదులుగౌడ్, వెంకటయ్య, మొగుదాల రమేష్‌గౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, బక్క శ్రీనాథ్, దాసోజు భిక్షమాచారి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సంస్థాన్ నారాయణపురం : క్రికెట్ ట్రోఫీ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

హామీల అమలులో సీఎం కేసీఆర్ విఫలం



గుండాల : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పడాల శ్రీనివాస్

బొమ్మలరామారం : ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో సీఎం కేసీఆర్ విఫలమయ్యారని బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలోని పలువురు యువకులు బుధవారం బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జగ్గర్ల ఆనంద్ గౌడ్, ఆరే కుమార్, చీర గణేష్, కూర బాబు, కొండల్, నమిలే బాలరాజు, మైలారం వంశీ, మహారాజ్, పవన్,బాబు, శ్రీరామ్, శ్రీకాంత్, మహేష్,శివ, మణికంఠ పాల్గొన్నారు.

గుండాల : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ కోరారు. బుధవారం గుండాల మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శిగా గంగాపురం రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మరాటి బీరప్ప, సర్పంచ్ రావుల మల్లేష్, లక్ష్మణ్, జక్కుల రామచంద్రు యాదవ్, విజయ్‌రెడ్డి, రవి, పద్మ పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

ఆత్మకూరు(ఎం): క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయని బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనువాస్ అన్నారు. మండలంలోని పుల్లాయిగూడెంలో ఆవుల నగేష్ జ్ఞాపకార్థం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల విజేతలకు బుధవారం బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెసరు గిరిజ, బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, అబ్బయ్య, కృష్ణయ్య, ఉదయ్‌కుమార్, సంతోష్, రామలింగయ్య, వీరయ్య, నరేష్ పాల్గొన్నారు.

వృద్ధులకు అండగా నిలవాలి

భువనగిరి : వృద్ధులకు ప్రతిఒక్కరూ అండగా నిలవాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి దశరథరామయ్య అన్నారు. బుధవారం మండలంలోని చీమలకొండూరు గ్రామ పరిధిలో గల శ్రీ షిర్డి సాయి వయోవృద్ధుల ఆశ్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమంలో ఉన్న వృద్ధులు ఒంటరి కాదన్నారు. న్యాయ సేవ చట్టం ప్రకారం వయోవృద్ధులు న్యాయసహాయానికి అర్హులన్నారు. అనంతరం వృద్ధులు ఆశ్రమానికి రావాల్సిన పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని జైలును సందర్శించారు. జైలు పర్యవేక్షణ అధికారికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దశరథరామయ్య

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



పార్టీలో చేరినవారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : మండలంలోని పల్లివాడ గ్రామానికి చెందిన పలువు నాయకులు, కార్యకర్తలు బుధవారం నార్కట్‌పల్లిలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులను మంజూరు చేస్తుందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు బీఆర్ఎస్‌లో తగిన గుర్తింపు దక్కుతుందన్నారు. పార్టీలో చేరిన వారిలో క్లెం రాములు, అరూరి శంకర్, చిన్న నారసింహ, బొలుగూరి శంకర్, నాంపల్లి నర్సింహ ఉన్నారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, నర్సింహ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుధవారం ఏనుగు సత్తిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, ఆర్డీఓ అరుణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, నోట్ పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మంజువాణీ, కల్పన, రూప, వెంకటేశం, యాదయ్య, మమత, మురళి, అలివేలు, అండాలు పాల్గొన్నారు.

ఉచిత కోచింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలి

రామన్నపేట : తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రూప్ 2,3,4 పరీక్షల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్‌కు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని రామన్నపేట ఎఎస్‌డబ్ల్యూఓ శైలజ తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఉచిత కోచింగ్ కోసం ఈ నెల 31వ తేదీ సాయంత్రం 5గంటల లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

వార్డుసభ్యుడు మల్లేశ్ మృతికి సంతాపం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన వార్డుసభ్యుడు, కళాకారుడు కందుకూరి మల్లేశ్(32) మంగళవారం మృతి చెందాడు. బుధవారం గ్రామంలో నిర్వహించిన ఆయన అంత్యక్రియల్లో డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు రూ.50వేలు అందజేశారు. అదేవిధంగా సర్పంచ్ లావణ్యదేవేందర్‌రెడ్డి రూ. 20వేలు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వాకిటి జంగారెడ్డి రూ.10వేలు, పైళ్ల ఫౌండేషన్ ద్వారా రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. సంతాపం తెలిపిన వారిలో సామ మధుసూధన్‌రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, వెంకటేశం, పాక మల్లేశ్, రమేశ్, అనిల్ , మల్లేశ్, కొయ్యడ నర్సింహ, బాల్‌రాజు, కృష్ణ, రవి, రాజు ఉన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

వలిగొండ : మండలంలోని ఆరూర్ రెవెన్యూ పరిధిలోని 409 సర్వే నంబర్‌లో గల ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ గ్రామానికి చెందిన అఖిలపక్ష నాయకులు బుధవారం స్థానిక తహసీల్దార్ గణేష్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జక్కిడి శ్రీనివాస్ రెడ్డి, నాగేష్,ఆవుల చంద్రకళ,బుర్ర నిర్మల, శ్రీనివాస్, నర్సింహారెడ్డి, యాదయ్య, లింగయ్య పాల్గొన్నారు.

నేటినుంచి 'కంటి వెలుగు' శిబిరాలు

సంస్థాన్ నారాయణపురం : జిల్లా వ్యాప్తంగా గురువారం నుంచి నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వ్యాధి నిరోధక టీకాల జిల్లా అధికారి డాక్టర్ పరిపూర్ణాచారి అన్నారు. మండలంలో నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమ ఏర్పాట్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఆయన వెంట సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి, వైద్యులు నరేష్, జీపీ కార్యదర్శి నరేష్, సూపర్‌వైజర్ లక్ష్మి తదితరలున్నారు.

బొమ్మలరామారం : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ సరిత అన్నారు. మండల ప్రాథమిక వైద్య కేంద్రంలో గురువారం ప్రారంభించనున్న కంటి వెలుగు కార్యక్రమ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ చంద్రమౌళి , మండల వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని కొండంపేట గ్రామంలో కంటి వెలుగు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రేమలత , వైద్యసిబ్బంది, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



బొమ్మలరామారం : కంటి వెలుగు ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ సరిత

చౌటుప్పల్ : మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం కంటి వెలుగు–2 కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ ఎం.శివప్రసాద్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 01వ వార్డుకు సంబంధించి జీఎస్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో, మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రంలో, చింతలగూడెంలోని ప్రాథమిక పాఠశాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

బీబీనగర్: మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమ ఏర్పాట్లను బుధవారం ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ పరిశీలించారు. ఆయన వెంట పీహెచ్‌సీ వైద్యులు యాదగిరి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



అడ్డగూడూరు : కంటి వెలుగు ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ చంద్రమౌళి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు ముక్తాపూర్‌లో, మండలంలోని సాయినగర్‌లో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు మండల వైద్యాధికారి యాదగిరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాజాపేట : మండంలోని లక్ష్మక్కపల్లి, రాజాపేట గ్రామాల్లో గురువారం కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఖమ్మం సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

సాక్షి నెట్‌వర్క్ : ఖమ్మంలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ బహిరంగ సభకు యాదగిరిగుట్ట పట్టణం నుంచి ఆ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ వాహనాలను డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. వారిలో ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు తదితరులున్నారు. తుర్కపల్లి మండలం నుంచి జెడ్పీ వైస్‌చైర్మన్ బీకునాయక్, ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్‌నాయక్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సింహులు, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం సభకు తరలివెళ్లారు. మోటకొండూర్ నుంచి నల్లగొండ–రంగారెడ్డి జిల్లా మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఆత్మకూరు(ఎం) మండలం నుంచి రైతు సమితి జిల్లా సభ్యులు కోరె భిక్షపతి, మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, ఎంపీటీసీ యాస కవిత, పల్లెర్ల సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు. ఆలేరు నుంచి మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, పుట్ట మల్లేషం, మొరిగాడి వెంకటేష్, బాలస్వామి, పూల శ్రవన్, కుండె సంపత్ తదితరులు సభకు బయలుదేరి వెళ్లారు. అదేవిధంగా మోత్కూరు నుంచి పురుగుల వెంకన్న, జంగ వెంకటనర్సయ్య, అన్నందాసు విద్యాసాగర్, జిల్లా రవి, రామన్నపేట నుంచి ఆ పార్టీ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, మల్లేశం పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ తదితరులు సభకు తరలివెళ్లారు.



యాదగిరిగుట్ట : జెండా ఊపి వాహనాలను ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

డ్రమ్ సీడర్ పద్ధతిపై అవగాహన

బొమ్మలరామారం : మండలంలోని పెద్ద పర్వతాపూర్ గ్రామంలో బుధవారం ఏఈఓ అబ్దుల్ రఫీ రైతులకు డ్రమ్ సీడర్ సాగుపై అవగాహన కల్పించారు. రైతులు వరి సాగును పాత పద్ధతిలో కాకుండా డ్రమ్ సీడర్ ఉపయోగిస్తే పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని పేర్కొన్నారు. డ్రమ్ సీడర్‌తో సాగు చేస్తే కోనో వీడర్ ద్వారా కలుపు తీయడం సైతం సులభతరం అవుతుందని తెలిపారు. డ్రమ్ సీడర్‌తో వరి విత్తనాలు బలంగా నాటుకోవడంతో అధిక దిగుబడి వస్తుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డి, రైతులు వెద్మ రాజిరెడ్డి, రంగారెడ్డి, గోపాల్ రెడ్డి, శంకరయ్య, యాదయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మోత్కూరు : జాతీయ మానవ హక్కుల క్యాలెండర్‌ను బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబల్ సీహెచ్.నరసింహ, మానవ హక్కుల మండల కమిటీ నియోజకవర్గ జాయింట్ సెక్రెటరీ కురుమేటి యాదయ్య, అడ్వైజర్ అవిశెట్టి అవిలుమల్లు, యాదగిరి, ఈడీఎస్ సెక్రెటరీ ఇటికాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ బుధవారం మండల విద్యాధికారి శ్రీధర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మన్నెం నరేందర్ రెడ్డి, వాటనాల కుమార్, పొట్లపల్లి స్వామి, జూలు నవీన్, తంగెళ్ళ లక్ష్మా రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేయాలి

అడ్డగూడూరు : కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు బుధవారం స ర్పంచ్ నారగోని అంజయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు వల్లంభట్ల రవీందర్ రావు ఆధ్వర్యంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో నిమ్మల పెద్ద వీరయ్య, నిమల్మ భద్రయ్య, నిమ్మల చిన్న వీరయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు బండి మధు, నాయకులు బొమ్మగాని లక్ష్మయ్య, కంబాల వారయ్య, సోమయ్య, వీరయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

బీబీనగర్: మండలంలోని జంపల్లి గ్రామానికి చెందిన బైరి వెంకటేష్ ఇటీవల మృతి చెందాడు. డీసీసీ అధ్యక్షుడు కుంబం అనిల్‌కుమార్‌రెడ్డి బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు సురకంటి సత్తిరెడ్డి, గోళి నరేంధర్‌రెడ్డి, పంజాల పెంటయ్యగౌడ్, నాగరాజు, రాములు పాల్గొన్నారు.



అడ్డగూడూరు : పార్టీలో చేరిన వారితో డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

నిరంజన్ కు నివాళి

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ డాకూరి నిరంజన్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసుకుంట్ల సత్యనారాయణ, ప్రకాశ్, సురేష్, పిట్టల బాలరాజ్, నాగరాజు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి



భూదాన్‌పోచంపల్లి : ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

సాక్షి నెట్‌వర్క్ : జిల్లా కేంద్రంతో పాటు చౌటుప్పల్, భూదాన్‌పోచంపల్లి, రామన్న పేట, సంస్థాన్‌నారాయణపురం, బీబీనగర్, ఆత్మకూర్(ఎం) మండలాల్లో బుధవారం టీడీపీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ. రామారావు వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. ఆస్పత్రుల్లోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.


ఘనంగా మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు

చౌటుప్పల్ : మండల కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు, యువజన సంఘాల ప్రతినిధులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు ఎండీ.బాబాషరీఫ్, కె.లింగస్వామి, మల్లేష్, ఆలె నాగరాజు, కొయ్యడ సైదులు, సుల్తాన్ రాజు, లక్ష్మణ్, డీఈ విశ్వేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, ఆర్ఐ.రఘుపతి, ఎస్సై హనుమాన్‌ప్రసాద్ పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు

పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ కార్యకర్తలు

ఆలేరు : అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని కోరుతూ ఆలేరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపుల్లో అర్హులైన వారికి అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. ఇంటి స్థలాలు ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మాటూరు జానమ్మ, బొద్దుల విజయ, రాచకొండ కళ్యాణి, జంగా సరళ, అలీమాబేగం, పోలమ్మ, కనకమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

వలిగొండ : ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగయ్య అన్నారు. బుధవారం మండలంలోని టేకులసోమారంలో నిర్వహించిన ఆ సంఘం జిల్లా వర్కషాప్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొండమడుగు నర్సింహ, బొల్లు యాదగిరి, రాచకొండ రాములమ్మ, సిర్పంగి స్వామి, సల్లూరి కుమార్, జూకంటి పాల్, శ్రీనివాస చారి, కల్కూరి రాం చెంద్రం తదితరులు పాల్గొన్నారు.